కావలి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక

కావలి, జనవరి 27

కావలి పట్టణ మున్సిపల్ ఛైర్మన్‌గా శ్రీ చక్కా సత్యనారాయణగుప్త ఈ నెల 25 న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సమావేశానికి మాజీ ఛైర్మన్ శ్రీ కోట రామమూర్తి వర్గం గైర్హాజరయ్యారు.

వైస్ ఛైర్మన్ పదవికి ప్రస్తుత ఛైర్మన్ గ్రూపుకు సంబంధించిన, ముగురు అభ్యర్థులున్నారని ఈ గ్రూపుకు నాయకుడైన శ్రీ దొడ్డ కొండారెడ్డి లేనందున ఆ ఎన్నిక జరుగలేదని, వారు వచ్చిన తర్వాత పద్దు బట్టు జరిగి అదికూడా ఏకగ్రీవంగా జరుగగలదని తెలుస్తున్నది.

హోటల్ వర్కర్సు యూనియన్ స్థాపన

భీమవరం జనవరి 27

భీమవరంలో ఈ నెల 24న నూతనంగా హోటల్ వర్కర్సు యూనియన్ స్థాపించబడింది.

శ్రీ వి. సత్యనారాయణ అధ్యక్షతన 150 మంది హోటల్ వర్కర్స్ సమావేశమై యూనియన్‌ను రిజిస్టరు చేయించాలని నిర్ణయించారు.

శ్రీ వి. సత్యనారాయణ అధ్యక్షులుగా శ్రీ కె. నాగేశ్వరరావు కార్యదర్శిగా, మరో 11 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

రిపబ్లిక్ దినోత్సవాలు

విజయవాడ, జనవరి 27

మాంటిసోరి శిశువిద్యాలయం ఆధ్వర్యాన దినోత్సవం జరపబడింది

విజయవాడ లయోలా వాణి డైరెక్టర్ శ్రీ దొరాంతస్వామి రెడ్డి కార్యక్రమాలు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.

పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కోటేశ్వరమ్మ, కార్యదర్శి శ్రీ కె ప్రసాదరావు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి వెంకటేశ్వరరావు శ్రీ కొన్న ఆగడ్డ రామలింగయ్య అతిథులు దినోత్సవం గురించి తమ బాలబాలికలకు వివరించారు

తరువాత విద్యార్థులు పెద్దాక ప్రదర్శనలు యిచ్చారు.

శ్రీమతి సరోజినీదేవి వందన సమర్పణతో సభ ముగిసింది (వి. వి.)

వరంగల్ లో

వరంగల్ లోని కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో రిపబ్లిక్ దినోత్సవం జరిగింది

నగర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం కాళిదాసు జాతీయపతాకం, అరుణ పతాకాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు నగర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లయ్య అధ్యక్షత వహించారు.

జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ యన్. మోహనరావు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ యర్రి వెంకట రామయ్య ప్రసంగిస్తూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు

నిరుద్యోగం పెరుగుతున్న ధరలు, విద్యార్థులలో అశాంతి మొదలైన తీవ్ర సమస్యలు పరిష్కారానికి సమర్థవంతమైన పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు ప్రజాస్వామికవాదులకు విజ్ఞప్తి చేశారు

అనంతరం విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ టి వెంకటరాములు, శ్రీ యన్.

4 నెలలుగా జీతాలురాని 500 మంది టీచర్లు

లోండజిల్లా టీచర్సు యూనియన్ కార్యదర్శి ప్రకటన

నల్గొండ, జనవరి 28

నల్గొండ జిల్లాలో వివిధ మండలాల సమితుల ఆధీనంలోని పాఠశాలలలో పని చేస్తున్న 500 మంది ఉపాధ్యాయులకు గత నాలుగు నెలలుగా జీతాలు రాని దుస్థితి పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీచర్స్ యూనియన్ నల్గొండ జిల్లా శాఖ కార్యదర్శి శ్రీ టి రామోహనరావు ఒక ప్రకటనలో తీవ్ర ఆందోళన వ్యక్తపరిచారు

ఆ ప్రకటనలో యిలా వుంది:

జిల్లాలో లోకల్ బాడీలు వారు గత సంవత్సరం తరువాత నూతనంగా విద్యామండలిని, ఇతర జిల్లాలనుండి బదిలీ అయి వచ్చిన, ప్రభుత్వపాఠశాలలనుండి సమితి యాజమాన్యంలోనికి బదిలీ అయిన వారికి జీతాలు చెల్లించి విడుదలచేయబడలేదు. ఈ విషయం గురించి డిసెంబరు మొదటివారం లోనే లేఖ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చి నప్పటికీ ఎలాంటి చర్య గైకొనబడలేదు. ప్రభుత్వ ఉత్తర్వులను దిక్కరించి సమితి యాజమాన్యాలు వ్యవహరించడానికి ఉపాధ్యాయులు బాధ్యులుకారు.

కనుక ఉపాధ్యాయులు నిరాశ, నిస్పృహ ఎదురు కార్యాచరణకు పూనుకొనక ముందే జీతాలు వెంటనే తగిన చర్య గైకొని వారికి జీతాలు అరికేటట్లు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

ట్రాక్టర్ బోల్తాపడి పలువురికిగాయాలు

గూడూరు తాలూకాలో

గూడూరు, జనవరి 27

నెల్లూరు జిల్లా గూడూరు తాలూకా ఉడతాపాలెం నుండి జనవరి 24 వ తేదీ 60 మంది వ్యవసాయ కార్మికులు ట్రాక్టరుపై సమీపంలో వున్న ఎల్లమాల గ్రామానికి పోతూండగా ట్రాక్టరు ప్రమాదానికి లోనయింది ట్రాక్టరులో వున్న వారందరికి దెబ్బలు తగిలాయి.

స్వల్ప గాయాలు తగిలినవారిని ఎల్లమాల గ్రామంలోనే వుంచి బలమైనదెబ్బలు తగిలినవారిని గూడూరు తీసుకువచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా ఇందు ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లో 30 మందిని చేర్చడం జరిగింది. ప్రమాదం జరిగినవారిలో సగం మంది స్త్రీ కార్మికులు. వీరిలో 8 మంది గర్భవతి లూడా వుంది.

గూడూరు ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌లో చేర్చబడిన 30 మందిలో 10 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయి. ట్రాక్టరును అతి వేగంగా నడపడంద్వారా యీ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది

కొంత పోలీసులు ప్రమాదానికి కారకులైన వారి మీద ఇంతవరకు ఎలాంటి తర్యతీసుకోలేదు. జిల్లా పోలీసు అధికారులు పై సంఘటనను పరిశీలించి దోషులు తగిలిన వ్యవసాయ కార్మికులకు సహాయం అందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పాఠశాల నూతన భవన ప్రారంభం

తుమ్మగొప్పు గ్రామంలో

భీమవరం, జనవరి 27

భీమవరం తాలూకా తణుకు దేవరు తుమ్మగొప్పు గ్రామంలో పాఠశాల నూతన భవనానికి ఎమ్ ఎల్ ఎ అధ్యక్షులు యిటీవల ప్రారంభోత్సవం చేశారు

వి. డి. వో. ఎతకానిష్కరణ అనంతరం సభకు మోలు గ్రామ సర్పంచ్ అధ్యక్షత వహించారు

శస్త్రచికిత్స లేకుండా విశ్రాంతి పొందగలరు



డా. రాయ్

సంధివాతం ఇలాగే ఉంటే ఎలాగు అనేక ఏళ్ళ ముందు సాధారణమైన మందులను తీసుకొనటవలన జబ్బు నయమయ్యేగా వినుచు వెంటనిలేదేదు వెంటనే 20 సంవత్సరాల అనుభవంగల ప్రఖ్యాతి గాంచిన డా॥ రాయ్ (గవర్నమెంటు రిజిష్టర్డు) నొప్పి నివారిణి (స్వస్థ కొనుముల స్వభావమును సరి చదివి తమ జీవితమును సుఖవంతం చేసుకొనుడు, నరముయొక్క బలహీనత మందులవల్లనే కాక ఎద్యుద్ధక్తి యంత్రములవలన కూడా బాగుచేయబడును, దీనివలన అతి త్వరలో విశ్రాంతి పొందినట్లగు.

సంప్రదించు సమయం:
ఉదయం గం. 8 00 నుండి మ. 1 00
సాయంత్రం గం. 4 00 నుండి రా 9.30

రాయ్ మెడికల్ హాల్
Branch Office: మొదటి అంతస్తు గాంధీనగర్. (అలంకార్ టాకీస్ ఎదుట)
విజయవాడ - 3
Head Office: మొదటి అంతస్తు సెయింట్ మేరీస్‌రోడ్ (మనోహర్ టాకీస్‌వద్ద)
సికింద్రాబాద్ (ఎ. పి.) ఫోన్: 72184

దక్షిణ అమెరికాదేశాల్లో సి. ఐ. ఎ. కుట్రలు

మాస్కో, జనవరి 28

అనేక దక్షిణ అమెరికా దేశాలలో, ప్రగతిశీల ప్రభుత్వాలను కూలదోయడానికి ఉత్తర అమెరికా అభివృద్ధి నిరోధకులతో సంఘ వ్యతిరేక శక్తులు చేతులు కలుపుతున్నాయి.

దక్షిణ అమెరికాలో సి. ఐ. ఎ. తన కార్యకలాపాల్ని ఎక్కువచేసినట్లు అమ్మడిస్తుందు అమెరికన్ వార్తా ప్రతికలే పేర్కొంటూ వుంటాయి

'శాన్ ఫ్రాన్సిస్కో క్రానికల్' వార్తాపత్రికలో, కొలంబియాలో 1974 లో జరుగనున్న ఎన్నికలలో ప్రగతిశీల ప్రజాతంత్ర శక్తులు గెలుచుకుంటా నిరోధించడానికిగాను సి ఐ. ఏ మితవాద పక్షాలతో చేతులు కలుపుతోంది దక్షిణ అమెరికాలో ప్రభుత్వాన్ని కూల్చి, అభివృద్ధి నిరోధకుల్ని అధికారంలోకి తేవడానికిగాను సి.ఐ. ఎ 14 000,000 డాలర్లు కేటాయించినట్లుకూడా ఈ పత్రిక తెలియజేస్తుంది. పెరూ చిలీలలో ప్రభుత్వాల్ని కూల్చడానికి సన్నాహాలు పూర్తి చేసినవి. ఎక్వెడార్, కొలంబియాలలో వామపక్ష శక్తులు సమైక్యం గాకుండా సి. ఐ. ఎ. అడ్డుకొందని కూడా ఈ పత్రిక తెలియజేస్తోంది

అమెరికన్ గుత్తాధిపత్యం విధానాలను వ్యతిరేకించే దేశాలపై సి. ఐ. ఏ. నిరంతర కుట్రలు సాగుతూ వుంటుంది

అట్లాంటా నేషనల్ "ఎనోరమా" ఇలా రాసింది.

"సి ఐ ఏ శక్తి ప్రస్తుతం చిలీమీద, పెరూ మీదపడ్డాయి అల్లెండి, అల్వరాడోల అమెరికా గుత్తాధిపతుల ఆస్తుల్ని స్వాధీనం చేసుకుంటూ అధ్యక్షులు తీసుకున్నారు అందుచేత వాళ్ళ గస్ ఎలా దెబ్బ తీయాలో పథకాలు సిద్ధం చేసుకుంది "

చిలీలో ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న ప్రగతిశీల సంస్కరణలు అమలు జరగకుండా చేయడానికి సి. ఐ. ఏ నానా అవస్థలు పడుతోంది, క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీ మొదలైన మితవాద పార్టీలతో చేతులు కలుపుతోంది అధికారంలో వున్న పార్టీపై విందూపూరిత విష ప్రచారం చేస్తున్నారు.

పెరూలోని ప్రెడ్ యూనియన్‌లో వున్న శ్రీ వ ఉగవాదులు గత ఆగస్టు నెలలో పెరూలో పెద్ద సమ్మె లేవదీశారు. రాజకీయంగా ఉల్లకిల్లోల పరిస్థితి సృష్టించడానికి ఎయత్నాలు జరిగాయి. కాని పెరూ కార్మికుల సమైక్యత మూలంగా వీరి ప్రయత్నాలు భగ్నం అయ్యాయి

పనామాలో నేషనల్ గార్డులకు సంబంధించిన అధికారులను, పైకి కనుపించని సి ఐ ఏ. నెమ్మదిగా జట్టులో వేసుకోవడానికి ప్రయత్నిస్తోంది ప్రభుత్వ వ్యతిరేకులను సి. ఐ ఏ. బాగా రెచ్చగొడుతోంది

కోస్టారికాలో, పానిస్టు సమ్మె [illegible] కోస్టారికాలో సి. ఐ. ఏ. బాగా డబ్బు సహాయం చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగిస్తోంది.

దక్షిణ అమెరికా దేశాల్లో సి. ఐ. ఏ యీ విధంగా బట్టలు అమరుతోంది.

ఇంటిఅదె అలవెన్సు నిర్ణయంపట్ల అసంతృప్తి

హైదరాబాద్, జనవరి 27

ఎయిడెడ్ స్కూళ్ళలోను, ప్రైవేటు స్కూళ్ళలోను పనిచేస్తున్న ఉద్యోగుల ఇంటిఅద్దె అలవెన్సు లెక్కించే విషయంలో కనుపుతీర్పాన్ని ఎరిశీలనలోకి తీసుకోలేదని ప్రభుత్వం చేసిన నిర్ణయంపట్ల తెలంగాణా ఎయిడెడ్, ప్రైవేటు స్కూళ్ళ టీచర్సు గిల్డు (హైదరాబాదు) విచారం వ్యక్తంచేసింది. నవంబరు 29 వ తేదీన గిల్డు సమావేశం జరిగింది.

కొంత కౌన్సిల్ సమావేశం ఫిబ్రవరి 6 వ తేదీ జరపాలని కార్యవర్గం నిర్ణయించింది ఈ సమావేశంలో పై అంశాన్ని, లిటరేచర్ ప్రభుత్వ నిబంధనలను ఎయిడెడ్, ప్రైవేటు స్కూళ్ళ ఉద్యోగులకు వర్తింపచేయాలనే అంశంపై కూడా చర్చిస్తారు,

స్వామి రామానందతీర్థ పురస్కారానికి కార్యవర్గం సంతకాలు సేకరించింది.

ఒంగోలులో సాంస్కృతి కోత్సవం

ఒంగోలు, జనవరి 27

ఒంగోలులోని గద్దలగుంటలో సంక్రాంతి సందర్భాన యీ నెల సాంస్కృతికోత్సవం జరిగింది వెంకటేశ్వర కళా సమితి వారిచే తప్పటగుసుడు (నాటకం), నవరసమాలు (నాటిక) ప్రదర్శించబడినవి. ప్రదర్శనలకు ముదురంగస్థల నటులు శ్రీ ఇండ్లా వెంకటరావు కలసి (ఒంగోలు సంస్థాపకుడు సమితి వి.డి.ఓ.) సన్మానంజరిగినది సభకు శ్రీధరతులు మార్కండేయ శర్మ అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖాధ



"శభాష్ వదినా" చిత్రంలో ఘట్టమనేని, చంద్రమోహన్

చిత్ర సమీక్షలు

శభాష్ వదినా

జీవితం మనిషి నెంతవరకు చేస్తుందో! ఎన్ని విషమపరీక్షలకు దారి తీస్తుందో. అస్తిపాస్తులతోపాటు మనుషులతోనే ఎలా జూదమాడుతుందో అరక్షణాలు చూస్తున్నదే. దీన్ని ప్రధాన ఇతివృత్తంగా, ఎడోలిత్తుకంగా విస్తరించబడిన దక్షిణి చిత్రం శ్రీకాంత్ ప్రొడక్షన్స్ 'శభాష్ వదినా'.

రామయ్య ఒకప్పుడు భూస్వామి. చెల్లెలు రాధ మినహా అతని కెవ్వరూ లేరు. ఆ చుట్టుపట్ల గ్రామాలలో దాగా డబ్బున్న చిన్న జమీందారు రామయ్య. రామయ్య, బాలయ్య ప్రాణమిత్రులు. ఆ వూళ్ళోనేవున్న ఒక భూ కామందు భూషయ్య కూతురు కృష్ణవేణిని రామయ్య వివాహమాడాడు. కృష్ణవేణి అదుపాజ్ఞల్లో పెరిగిన దైనందున, రామయ్య జూదరులతో ఎప్పుడైనా కొద్ది అభిప్రాయ భేదా లొచ్చినా తన కావురం తక్కువగా దిద్దుకొంటున్నది.

రామయ్య బావమరిది బ్రహ్మానందం ఇచ్చిన రిపోర్టు వల్ల పోలీసులు జూద గృహంపై దాడిచేసి రామయ్య, బాలయ్య అరెస్టుచేసి, వారి ఆస్తులకు అటాచ్ చేయడం జరిగింది. దాంతో గట్టిగా వున్నవారి పరువు బజారున పడ్డది. రామయ్య బాల్య కృష్ణవేణి జరిమానా చెల్లించజేసి భర్తను విడిపించజేసింది తర్వాత రామయ్య చెల్లెలు రాధ వివాహం ఒక పెద్ద సమస్య అయింది. బాలయ్య తాను పెళ్ళి చేసుకుంటానంటాడు. కానీ తాను జూదగాడైనా మరో జూదగాడికి తన చెల్లెలి నిచ్చి పెళ్ళి చేసేందుకు రామయ్య ఇష్టపడిరేరు. స్నేహితుడు కాపాడాడు. అ సందర్భంలో పోలీసులు రాముని అరెస్టు చేశారు. అ అమ్మాయి పాత్రధారి మధ్యలో వాగ్వివాదం పెరిగింది దాంతో తనదు యి వ్యవహారమే అమ్మ వెంటనే ఇష్టపడి బాలయ్య వద్దకి చేరుగా యూదాస్తి బాలయ్య పరం చేసేసి మిగిలిన 20 వేల రూపాయలు పుచ్చుకున్నాడు రామయ్య.

అయితే అంతటితో ఆగలేదు. రామయ్య జూదపు దారతం. 'ధర్మరాజు'లా అమిగిలిన 20 వేలతోపాటు, తన చెల్లెలు రాధనుకూడా వందెకరాలకి ఓడిపోయాడు. బాలయ్య రాధను గెలిచి అమెను యిష్టపడి వివాహంచేశాడు. కానీ అప్పటికే రాధ పెళ్ళి గొడవతో విసుగు మైంది. రాధకు గోపీ తగిన వరుడని యాంత గిమిహాదిన దుండువ్వనుంతా పెచ్చుకొంటున్న సందర్భంలో రామయ్య ఆలోచించి ఓడిన ధర్మరాజులా వచ్చాడు. అక్కడి నుండి కథ తక్కువ మలుపులు తిరిగి కృష్ణవేణి 'శభాష్ వదినా' అని ఎలా అనిపించుకున్నదీ చిత్రం చూస్తే బోధ పడుతుంది.

రామయ్యగా హరినాథ్ బాలయ్యగా కృష్ణంరాజు పాత్రోచితంగా నటించారు. కృష్ణవేణిగా కె. ఆర్. విజయ ఆ పాత్రకు జీవం పోశారు. భూపాళ్, చంద్రమోహన్ తమ పాత్రలకు న్యాయం చేశారనడం అతిశయోక్తి కాదు. రాధ రామలింగయ్య, రాజబాబు, రమాప్రభ తక్కిన పాత్రధారుల హాస్యం అందించారు. రాజశ్రీ సంభాషణలు చిత్రానికి వన్నె తెచ్చాయి. మహాదేవన్ సంగీతం హాయిగా వుంది, ఆకట్టేసు. దాశరథి, కొసరాజు పాటలు వినిగిన గీతాలు రచించారు. దక్కిని ఛాయాగ్రహణం ఆకట్టుకొంటుంది. కొసరాజు పాటలు ప్రజాదరణ పొందాయి. కె. విశ్వనాథ్ దర్శకత్వం పరిపక్వతతో నిర్వహించారు.

ఇంకా రాజకోటిలింగయ్య, సాక్షి రంగారావు, అపర్ణ, మాలతి, శివరావు, కె. ఎస్. ప్రకాశ్, ఎం. ఎస్. ఎస్. ఎస్

ఒంగోలుజిల్లా కాంగ్రెస్ మురాల పోటా పోటీలు

ఒంగోలు, జనవరి 29

మాజీ సిండికేటు, స్వతంత్ర కానన పక్షాలు శ్రీ పగడ కోటయ్య, శ్రీ వి.సి.శేషరావు, దివి కొండయ్య చౌదరి ప్రభృతులు కాంగ్రెసులో చేరినప్పటినుండి జిల్లా నాయకత్వం కొరకు వివిధ మురాలమధ్య పెనుగులాట, తీవ్రస్థాయికి చేరుకొంది

ఈ మురాలలో శ్రీ చెంచురామానాయుడు నారపరెడ్డి ప్రధానపాత్ర వహిస్తున్నారు

ఒంగోలుజిల్లాలో 13 అసెంబ్లీ నియోజక వర్గాలున్నవి. దరిలో నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి రావిపాటిని హానందమినహా మిగిలినవారంతా కాంగ్రెసువారిగానే 1967 ఎన్నికలలో వచ్చారు. ఈ జిల్లా కాంగ్రెసులో శ్రీ కొండా నారపరెడ్డి (మాజీ మంత్రి), శ్రీ యస్. చెంచురామానాయుడు (వస్తుత మంత్రి) విడివిడి రంగారెడ్డి (కానన మండలి అధ్యక్షుడు) మురాలున్నాయి

కాంగ్రెస్ రెండుగా చీలిన సందర్భములో చీరాల నియోజక వర్గ యం. ఎల్. ఎ. పగడకోటయ్య, పంతనూతలపాడు యం. ఎల్. ఎ శ్రీ వి. సి. శేషరావు నిండికేటులోనికి వెళ్ళారు. వి. సి. శేషరావుకూడా సిండికేటు అధ్యక్షుడుగా వున్నారు. ఈ జిల్లాలో పగడ కోటయ్య సిండికేటు ముఖ్యులుగా నవిచేశారు గత పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిగా తనకు టిక్కెట్టు రాలేదనే కారణంతో అప్పటి వరకు కాంగ్రెసుకు ప్రాతినిధ్యము వహించే పొదిలి నియోజకవర్గ ఎం. ఎల్. ఎ. శ్రీ కాటూరి నారాయణస్వామి బహిరంగంగా కాంగ్రెస్ అభ్యర్థి అయిన శ్రీ ఇలి వెంకట రెడ్డిని ఓడించుటకు తీవ్రప్రయత్నం చేశారు దరి నియోజకవర్గ ఎం. ఎల్. ఎ శ్రీ రాచాటి మహానంద కూడా గత పార్లమెంటు ఎన్నికలలో సిండికేట్లకు నవిచేసినవారు. ఈ జిల్లాలో స్వతంత్రపార్టీకి ప్రముఖ పాత్ర వహించే దివి కొండయ్య చౌదరి కూడా కాంగ్రెసుకు వ్యతిరేకంగా పని చేసినవారే.

ఇద్దరంతర ఎన్నికలలో కాంగ్రెసు అనుండి నిజయాన్ని సాధించుట, స్వతంత్ర పార్టీ, సిండికేటు బాపుదెన్ని తినటముతో యిక వారికి రాజకీయ భవిష్యత్తు వుండదని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా కాసు బ్రహ్మానంద రెడ్డి తొలగినపుడే అవకాశంగా చూసి శ్రీ వి. సి. శేషరావు, ప్రభృతి కోటయ్య, దివి కొండయ్యచౌదరి, పదులే ప్రధానమని కాంగ్రెసులో చేరారు. స్వతంత్రుడుగావున్న శ్రీ రావిపాటి మహానంద యీ ఎన్నికలలో కాంగ్రెసు టిక్కెట్టు సంపాదించుటకు రెండు మురాల క్రిముల కాంగ్రెసులో చేరారు.

వీరంతా కాంగ్రెసులో చేరినది లగాయతు జిల్లానాయకత్వముకొరకు పెనుగులాట - అది మరి ఎన్నికలు సమీపించే కొద్దీ తారా స్థాయికి చేరుకొన్నది. జిల్లాకాంగ్రెసు అడ్‌హాక్ కమిటీలో అభ్యర్థుల సెలెక్షన్ విషయములో మూడు గ్రూపులు పోటాపోటీలుపడి చివరకు శ్రీ కొండా నారపరెడ్డి, పిడతల రంగారెడ్డి గ్రూపులు ఏకమై శ్రీ నలమోతు చెంచురామానాయుడు గ్రూపుపై అధిక్యతను సాధించాయి. జిల్లాలోవున్న ఎదమూడు నీకు కుగాను, శ్రీ చెంచురామానాయుడు నియోజకవర్గము మినహా మిగిలిన ఎన్నింటిలో నియోజకవర్గాలలో వారికి అనుకూలమైన అభ్యర్థులను ఎన్నిక చేశారు దీంతో చెంచురామానాయుడు గ్రూపు తోక తొక్కిన త్రాచులవలె ప్రత్యర్థి వర్గాన్ని దెప్పి తియజకలో రాష్ట్ర ఎన్నికల కమిటీలో తన విజయాన్ని సాధించినదని ఎద మూడు నియోజక వర్గాలలో ఒకటి రెండు మినహా మిగిలిన అన్ని నియోజక వర్గాలలో తనకనుకూల అభ్యర్థులను ఎన్నిక చేయించుకో గలిగింది. దీంతో నారపరెడ్డి, రంగారెడ్డి, వారి అంతరాన్ని తగ్గించుటకు కాపటముతో కేంద్ర ఎన్నికల కమిటీలో తమ గ్రూపు అధిక్యతను సాధించుటకు ఢిల్లీ వెళ్ళారు.

మొత్తంమీద యేమేమైనా యీగ్రూపుల మధ్య ఐక్యత అసంభవమని నర్వేసర్వ తా నివిపిస్తున్నది. కొంతమంది అందోళనకారులు కూడా రంగములోనికి వచ్చే సూచనలు కనిపిస్తున్నవి.

నేడే దర్భంగా నియోజకవర్గంలో పోలింగ్

దర్భంగా, జనవరి 29

బీహార్‌లోని దర్భంగా లోక్‌సభ నియోజకవర్గానికి రేపు ఆదివారం పోలింగ్ జరుగుతుంది నిన్న సాయంకాలానికి ఎన్నికల ప్రచారం ముగిసింది

ఆ నియోజకవర్గానికి (ఉప ఎన్నిక) మొత్తం ఏడు గురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అయితే కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యల్. ఎన్. మిశ్రాకు సోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ రామ్‌సేవక్ యాదవ్‌కూ మధ్య మాత్రమే ప్రధానమైన పోటీ ఉంటుంది.

సభలు-సమావేశాలు

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ అత్యవసర సమావేశం ఫిబ్రవరి 1 వ తేదీ విజయవాడలో జిలా సమితి కార్యాలయంలో జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య కార్యవర్గ సమావేశం జనవరి 31 ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లో జరుగుతుంది

దేశపు నోటీసుగా భావించి ఎత్తివేయాలని ప్రధాన కార్యదర్శి శ్రీ [illegible] కోరుతున్నారు.

పాక్ సైనికుల అమానుష హత్యాకాండ గురించి సాక్ష్య సేకరణ

బుల్సూ, జనవరి 28

అనేక వర్ధశాలలు బంగ్లాదేశ్ అంతటా ఇప్పుడిప్పుడే బయట ఎదుతున్నాయి ఆ భవనాల్లో కుప్పలు తిప్పలుగా మానవ కంకాళాలగపిస్తున్నాయి పాక్ పాలకులు రహస్యంగా ఉంచిన ఈ వర్ధశాలలన్నింటినీ బంగ్లాదేశ్ ప్రభుత్వం బయట పెడతోంది. ఆ దృశ్యాలన్నీ భయానకంగా ఉన్నాయి ఒక నిముషం కొంతలో పాక్ సైనికులు పారిచిన మానవ రక్తం గడ్డకట్టుకొనిపోయి అలాగే ఉండిపోయింది కొమ్మిది మాసాల భయానక పాలనలో పాక్ సైనికులు గావించిన అగుప్పాకుమైన హత్యాకాండ బయటికి వస్తూంది

అమానుష సైనిక పాలనలో బెంగాలీల పైసాగిన ఎడతెగని హత్యాకాండపై సాక్ష్యాలసేకరణ కొనసాగుతోంది ఈ పేకరణ ఒక్కబుల్సూ ప్రాంతంలోనే లక్షమంది బెంగాలీలను హత్య చేసినట్టు తెలుస్తోంది,

14 రోజులపాటు జరిగిన యుద్ధంలో ఇక్కడే ఎక్కువకాలం ముక్తివాహిని, భారత సైన్యాలు పోరాడవలసివచ్చింది

బంగ్లాదేశ్‌లోని పాక్ అధికారులంతా లొంగిపోయినా బుల్సూలో మిలిటరీలొంగిపోక, తమ నాయకుణ్ణి వెన్నుదిరిచి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్నేర్పరచి పోరాటం సాగించారు.

గుల్మారి నగర శివార్లలో కూడా చెల్లా చెదురుగా పడి ఉన్న మానవ కంకాళాలు, ఇప్పుటికీ వాటి సంబంధించి ఉన్న చిరిగిన చీరలు, ఇంగి పేరికలు నాట్య పేకరణకై జరిగిన ఈ గలిచిపుర్ బయట పడ్డాయి

గుల్మారీ ప్రాంతంలో కనీసం 15 వేల మందిని చంపడం జరిగి ఉండుంటుందని నమ్ముతున్నారు. అనుదినమూ రాత్రినక ఎగసిన మూసాల తరువాత జరిగిన హత్యాకాండవల్ల నగరంలో నివసించే ప్రజలకు బుల్లెట్టు కాల్పులకు ముందు చనిపోయే దినుల ఆర్తనాదాలూ, కేకలు, హాహాకారాలూ, పెడబ్బాలూ వినిపిస్తూనే ఉండేవి

సదీకీంలో నాగిన సామూహిక హత్యాకాండకు అంతేలేదు బాయినెట్లతో పొడిచిన తర్వాత వారి పెదెక్కలు విరిచికట్టి నదిలో పారేయడం జరిగేది.

ఇవికాక పాక్ సైనికులు వధ్యశాలలు గావించుకున్న గృహాలు గట్టు మట్టు కాకుండా జరిగిన సామూహికహత్యాకాండకు అంతేలేదు

అధిష్ట వశాత్తూ కాకతాళీయంగా మృత్యువునుండి బయటపడిన కక్షిపరసేన్ అనే టెక్సాఫీసులోని ఉద్యోగి ఒకడు ఈ విషయమై ప్రత్యక్ష సాక్ష్యం ఇచ్చాడు, ఆయన పాక్ సైనికులవలనుండి తప్పుకొని ఒక మసీదులో శరణుపొందాడు తర్వాత తన కటుంబంతో భారతదేశానికి చేరుకోగలిగాడు

పాకిస్తాన్ సైనికులు తమహత్యాకాండను మార్చి 25కు ముందే ప్రారంభించారు. మార్చి 25న ప్రదర్శకులలో 10 మందిని, ఒక చిన్న పిల్లవాడిని పొట్టన పెటుకోవడంతో ఈ హత్యాకాండ ప్రారంభమైంది. మార్చి 26న ప్రస్తుత బంగ్లాదేశ్ వ్యవసాయ మంత్రి అబుల్ జలీల్ నడిపిన ప్రదర్శనపై కాల్పులు జరిపి పొట్టపెట్టుకోవడంతో పారంభమైన హత్యాకాండ బంగ్లాదేశ్ విముక్తి అయ్యేవరకూ కొనసాగుతూనే ఉంది

రాజేశ్వరరావు ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

బడిదారీ వ్యవస్థతో కూడిన ప్రభుత్వమైనప్పటికీ మొన్నటి యుద్ధంలో సంపూర్ణ తోడ్పాటు నిచ్చింది,

ఆ యుద్ధంతో బంగ్లాదేశ్‌కి స్నేహితులెవరో శత్రువులెవరో తెలిసిపోయారు.

"భారతదేశంలో పదికోట్లమందికి ఒంటి పూట భోజనంకూడా లేదు దేశంలో పేదరికం. నిరుద్యోగం నానాటికీ పెరిగిపోతూనే దానికి మూలకారణాన్ని పరిష్కరించకుండా ఆనాలాని తగిలిండ మంటున్నారు. కాంగ్రెసు పార్టీ నిరుద్యోగ సమస్యలకి పరిష్కారం చూపలేకపోతోంది

ఎందదార ఇక్కడి ఉత్పత్తి అవుతుంటే మనకి కిలో మూడు నుండి రకి దానిని అమెరికాకి ఇరవై రెండు పైసలకు అమ్ముతున్నారు. నిత్యజీవితావసర వస్తువులకు రేషనింగు పెట్టి కపోతే ధరలను అరికట్టడం ఎలా సాధ్యం? గోధుమలకి ఎక్కువ నిల్వ చేస్తోంది. వాటిని ప్రజలకందివ్వకుండా ఇండోనేటు మిల్లర్లకి లాభం కలిగించడానికి వారిని యుద్ధేచ్ఛగా వదిలివేసింది. వారిపద్ద నుండి ఎన్నికల నిధిని వసూలు చేసుకుంటున్నారు. ఇంకా ధరలు పెరుగుతాయి దీనికి తోడు అవసరమైన కోట్ల రూపాయలనోటును ముద్రిస్తున్నారు. దీనిని అరికట్టడానికి ప్రభుత్వానికి సాధ్యంకాదా? కాంగ్రెసు మంత్రులు దొంగసంతాలు, ఎరువుల వ్యాపారాలతో సంబంధం వుంటే ఎలా సాధ్యపడుతుంది?

"తాతియం చేసిన బ్యాంకుల నుండి పెద్దలు సామాన్య ప్రజల కివ్వలేదు భూస్వాములకిచ్చారు. వారు ధాన్యాన్ని లోని నిల్వచేసి బ్లాక్‌మార్కెట్టులో అమ్ముకుని దాగుకున్నారు. లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్‌లో డబ్బు కూడా ఇదేవిధంగా కోటి ఖర్చులకే ఉపయోగపడుతోంది.

"ప్రభుత్వ పరిపాలన యింట్లో [illegible]. లైటు ఎర్రకోట మోతలా వుంది ఆర్థిక ప్రతిష్ఠ కలిగివున్నప్పుడే విదేశీ ప్రతిష్ఠ కలుగుతుంది. అందుకు కాంగ్రెసు కాంగ్రెసు సిద్ధాంతాలు పనికి రావు. ప్రజలకు కాంగ్రెసు ఉపయోగపడుతోంది.

"కమ్యూనిస్టు పార్టీ తరపున కార్యక్రమం పెట్టాం. భూ సంస్కరణలు సక్రమ పద్ధతిలో జరగాలన్నాం. భార్యాభర్తలు బినామీ పేరుకిచ్చుకుని తమ కున్న భూమిని, సంపదని కాపాడుకుంటున్నారు. కాంగ్రెసులో భూస్వాముల ప్రాబల్యం తగ్గలేదు.

స్వతంత్రపార్టీలోనివారు పద్దెనిమిదివుంది కాంగ్రెస్‌లో చేరారు.

"కాంగ్రెసు పేరుతో పూటకి పుల్లయినా నెగుకుందనే ధైర్యంతో వాదున్నారు. తిమ్మారెడ్డి ఎదుపులకుంభకోణాన్ని, ఎం టి. రాజు ఆక్రమ భూమి ఆక్రమణని కమ్యూనిస్టుపార్టీ బయటికి లాగింది అందుకని ఈ కాంగ్రెస్ పాలనలో నిరుద్యోగం, దరిదం పోతాయని మేము అనుకోవడంలేదు.

మార్క్సిస్టు పార్టీకి ఇక్కడ బలమెంతో అందరికీ తెలిసిందే. మార్క్సిస్టులకి బలంగా వున్నచోట మేము అడ్డు పెట్టడంలేదు. వారు మా బలం అడ్డుపెడుతున్నారు. అందుకు నిదర్శనమే ఇక్కడి మార్క్సిస్టు పార్టీ పోటీ మేము కాంగ్రెసులో కలిసిపోయామని వాదించేమార్క్సిస్టులుకాంగ్రెసు మంత్రులతో విందులు గుడిచి, లాలూచీపడి రహస్యంగా స్వరాలు చేయించుకుంటున్నారు.

కమ్యూనిస్టు పార్టీకి వినానికి సంబంధించిన మేరకు కాంగ్రెసులోని అధ్యాయక శక్తులను బలపరిచి కలిసి పనిచేస్తున్నాం, కేరళకి అచ్యుతమేనన్ నాయకత్వాన గల ప్రభుత్వం లోగడ మార్క్సిస్టు నాయకుడు నంబూద్రిపాద్ చేయలేని సంస్కరణ లెన్నింటినో చేస్తూంటేఅక్కడికాంగ్రెసు వారుఎన్నడూఅడ్డుపడలేదు పూర్తిసహకారిస్తున్నారు కేరళలో 27 లక్షల మంది కౌలు దార్లకి భూములనిచ్చారు. పెద్ద భూస్వాముల నుండి అయిదు లక్షల యకరాలు అదనిప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు, కార్మికులకు ఏ రాష్ట్రంలోనూ లేని కనీస్వరీ గ్రాట్యుటీ స్కీమునికి అమలు జరిపారు

కాబట్టి ప్రజాధికం కమ్యూనిస్టుపార్టి విధానాన్ని ధృఢంగా బలపరిచింది శ్రీ చౌదరిని నెగ్గించాలని విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షులు శ్రీ మిళ్ళపూడి "చిరకాలంగా కమ్యూనిస్టుపార్టీ ఏ సమస్యల మీద ఆందోళన చేసిందో వాటిని అమలు జరుపుతానని కాంగ్రెసు ప్రకటించింది అది కూడా తన విధానాలు పైచేయి పొంది, 67 లో అనేక రాష్ట్రాలలో ఓడిపోయిన తరువాతనే చేసింది

ఇందిరాగాంధీ పోషణిలాన్ని తెస్తుందని మాకు భ్రమలు లేవు. ఉత్పత్తి సాధనాలు జాతీయం కావాలి భూసంస్కరణలు అమలు జరగాలి. అపుడే నిజమైన పోషణిలం వస్తుంది, ఈ విధానాల కోసం నిరంతరం నిస్వార్థంగా పోరాడే చౌదరిని గెలిపించాలి" అన్నారు.

శ్రీ విట్టూరి ప్రభాకరచౌదరి ఈ సందర్భంగా ప్రసంగించారు.

జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులు

హైదరాబాద్, జనవరి 28

ఇంటరీ మీడియట్‌లో మొదటి సంవత్సరానికి క్లాసులయినందున సిలబస్ మే ఒకటవ తేదీకి పూర్తి చేయాలనిచెప్పబడినట్లయితే మే 16వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు వేసవి సెలవులు ఇవ్వవచ్చని ఇంటర్‌మీడియట్ విద్యాబోర్డు నేడు ఉత్తరువులు జారీ చేసింది

జూనియర్ కళాశాలల లెక్చరర్లు అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకోబడింది

నిక్సన్ పన్నాగం

లీధాన్ ఫీ విమర్శ

టోక్యో, జనవరి 29

నిక్సన్ 8 లక్షల ఎతిపాదన "అమెరికా ఆసలు పరకాన్ని కప్పిపుచ్చడానికి చేసే మోసమే"నని ఉత్తర వియత్నాం ఉపప్రధాని లీధాన్ ఫీ నేడు చెప్పినట్లు తెలుస్తూంది

అమెరికా సైన్యాలను ఉపసంహరించుకుని వెటుబడిన అమెరికా సైనికులందర్నీ వెనక్కు పంపి, అదేసమయంలో యుద్ధాన్ని వియత్నామీకరణ చేయాలనే విధానాన్ని కొనసాగించడం సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని కాపాడితీయే నిక్సన్ ఎన్నాగమని లీధాన్ ఫీ చెప్పారు.

ఉత్తర వియత్నాం ప్రతిపాదనలకు పోలాండ్ రాయబారి గురువారంనాడు చేసిన పిందులో ప్రసంగిస్తూ అయన పై విషయం తెలిపారు.

గున్నార్ జారింగ్ దాకార్ పయనం

న్యూయార్క్, జనవరి 28

ఎత్తిమాసియా సంక్షోభంపై సెనెగాల్ అధ్యక్షులు, ఓయోపోల్డ్ సెన్‌గోరితో చర్చించేందుకు గాను ఐ.రా.స ప్రత్యేకదూత గున్నార్ జారింగ్ నిన్న యిక్కడి నుంచి దాకార్ బయలుదేరి వెళ్ళారు.

ఆఫ్రికన్ సమైక్యతా సంస్థ సబ్ కమిటీ ఉపాధ్యక్షులైన సెన్‌గోరి ఆహ్వానంపై జారింగ్ దాకార్‌కు వెళ్ళారు.

డాక్టర్ జారింగ్ తన చర్చలపై ఐ.రా.స. ప్రధాన కార్యదర్శి వాల్డ్‌హీమ్‌కు ఒక వివేదికను సమర్పిస్తారు.

భుట్టో అమ్మాన్ పర్యటన రద్దు

న్యూఢిల్లీ, జనవరి 28

పాక్ అధ్యక్షుడు భుట్టో తన అమ్మాన్ పర్యటనను రద్దుచేసుకున్నారు.

తగిన సమయం లేనందున పర్యటన రద్దయిందనీ మరొకసారి అమ్మాన్‌పచ్చి దాలాలం గమనగలనని జోర్డాన్ రాజుకు భుట్టో సందేశం పంపారు.

నిక్సన్ పథకంపై చైనా మౌనం

పెకింగ్, జనవరి 28

ఇంతో చైనా యుద్ధానికి సంబంధించి నిక్సన్ సూచన పథకంపై చైనా నేటి వరకూ వ్యాఖ్యానించలేదు.

నవచైనా అధికార వార్తాసంస్థ కమ్యూనిస్టు పార్టీ పత్రిక పీపుల్స్ డైలీలు నిక్సన్ మంగళవారంచేసిన ప్రకటనగానీ, ఉత్తర వియత్నాం, పారిస్‌లో దక్షిణ వియత్నాం నిస్సహ ప్రభుత్వం ప్రతినిధి విమర్శలనుగానీ ప్రచురించలేదు.

బెంగుళూరులోని స్మాల్ కాజస్ కోర్టు

S. C. No. 1008 of 1971

వాది: యస్. వి. కృష్ణారావు

ప్రతి వాదులు:

(1) యస్ అంజనేయగుప్త
S/o. వెంకటదలయ్యశెట్టి
వయస్సు 45 సం॥లు.

(2) శ్రీమతి యస్. ఏ రాజ్యలక్ష్మమ్మ
మొదటి ప్రతివాది భార్య
వయస్సు 38 సం॥లు

C/o డా. సుంకు బలరాం,
గౌరమ్ నర్సింగ్ హోం,
ఒంగోలు (ఎ పి)

రు 880/-లు మొత్తం కోర్టు అప్పులు ప్రస్తుత ఒడ్డీతో వసూలు చేసేందుకు వాది దాఖలు చేసిన కేసును ది. 7-2-1972 న విచారించుటకు నిర్ణయించబడినదని. పైకేసులోని ప్రతివాదులు తప్పక గమనించవలెను. పదవ తేదీన ప్రతివాదులు హాజరుకాకపోయిన యెడల కేసు ఎక్స్ పార్టీగా నిర్ణయించబడును

బై ఆర్డర్ ఆఫ్ కోర్టు
యస్. కె. వి చలపతి
వాదికరుపు అడ్వకేటు
బెంగుళూరు ది. 27-1-72

దేహపుష్టికి ఆరోగ్యానికి
సుందర డి.గోపాలరావుగారి
జీవామృతం
1898 నుంచి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్)లిమిటెడ్
మదరాసు 17

దర్భరోగులకు ఉత్తమవైద్యము
హస్త ప్రయోగం అవయవము చిన్నదగుట అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టం నపుంసకత్వము, ఉబ్బసము, క్షయ, టౌల్లి, తర్మ వ్యాధులు, కడుపునొప్పి చెవుడు, పోస్టు ద్వారాకూడా చికిత్స చేయబడును.

డాక్టర్ పి. కుమారస్వామి దేవర, టి.డి.రోడ్, తెనాలి. ఫోన్: 551
బ్రాంచి. 9-D. శివాజీస్ట్రీట్, మద్రాసు.17

ఆంధ్రప్రదేశ్ పోలీస్

నోటిఫికేషన్ సవరణ

పోలీస్ ఎస్.ఐ.స్పెక్టర్ల అప్పాయింట్‌మెంటు నోటిఫికేషన్ 4-1-72 న ప్రకటన చేయబడినది జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లేదా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వారికి దరఖాస్తులు దాఖలుచేయు తేదీని 30-1-72 నుండి 29-2-72 వరకు పొడిగించడమైనది

(సం॥) జె. ఎస్. సాల్‌దన్‌హా
ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్.

వి లేకరులకు సూచనలు

1971 సంవత్సరం ఇంగ్లీషు బోర్డు కార్డులు జనవరి నెలాఖరుకు విశాలాంధ్ర కార్యాలయానికి తిరిగి పంపమని విలేకరులందరికీ పుస్తకాలు రాయడం జరిగింది పతికా ముఖాన ఎదురించడం కూడా జరిగింది కాని చాలమంది విలేకరులు కార్డులు తిరిగి పంపలేదు

కాన పాతకార్డులు తిరిగి పంపితేనే కొత్తకార్డులు జారీ చేయబడతాయని గుర్తించగోర్తాం.

— సంపాదకుడు

మెసూర్‌లో 175 మంది అభ్యర్థుల నిర్ణయం

రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల కమిటీ చే

న్యూఢిల్లీ, జనవరి 28

మైసూర్‌లో 175 నియోజక వర్గాలలో అభ్యర్థులను రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించింది. వీరిలో నిండికేటుకు చెందిన మాజీ మంత్రులుకూడా వున్నారు

మరో 20 నియోజక వర్గాలలో అభ్యర్థులను నిర్ణయించటాన్ని రాష్ట్ర ఎన్నికల కమిటి ఎదిరిస్తున్నది, మరో 6 సీట్లలో అభ్యర్థుల ఎంపికను శ్రీ ఉర్స్ నిర్ణయానికి వదిలివేయబడింది

మైసూరు అభ్యర్థుల జాబితాను ఎఐసి. సి కి రేపు సమర్పిస్తామని రాష్ట్రఎన్నికల కమిటి అధ్యక్షులు శ్రీ దేవరాజ్ అర్స్ పత్రికల వారికి తెలియచేశారు.

మైసూరు అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి రేపు పరిశీలించవలసి వుంది. ప్రధాని శ్రీమతి గాంధి రేపు ఢిల్లీలో వుండరు. కాబట్టి మైసూర్ జాబితాను కొద్దిరోజులలో పరిశీలించవచ్చునని భావించబడుతూంది

మాజీ సిండికేట్ మంత్రులు శ్రీ పి యల్. పాటిల్, మహమ్మద్ ఆలీకూడా కాంగ్రెసు టిక్కెట్లు ఇచ్చినట్లు తెలుస్తుంది, ఇద్దరంతర ఎన్నికల సందర్భంగా వీరు కాంగ్రెసులో చేరారు.

17 మంది అభ్యర్థుల పేర్ల పకటన

మహారాష్ట్రమార్క్సిస్టుపార్టీచే

బొంబాయి, జనవరి 28

మహారాష్ట్ర శాసనసభకు జరుగనున్న ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా 17 మందితో మార్క్సిస్టుపార్టి రాష్ట్ర శాఖ నేడు విడుదల చేసింది.

కాంగ్రెస్ వ్యతిరేక ప్రజాతంత్ర సంఘటన ఏర్పాటుకు చేసిన ప్రయత్నాలు విఫలం కావటంతో తమ పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసినట్లు రాష్ట్ర మార్క్సిస్టుపార్టి కార్యదర్శి శ్రీ ఎస్. వై. కొల్హాట్కార్ నేడిక్కడ విలేకరులకు తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ వ్యతిరేక ప్రజాతంత్ర సంఘటనకు ప్రయత్నం జరిగితే తమ పార్టీ పూర్తి సహకారమిస్తుందని ఆయనన్నారు

బొంబాయి నగరంలో 4, థానా జిల్లాలో 5, నాసిక్‌జిల్లాలో 3, ధరీలో 2, రాయిగడ్, నాగపూర్, షోలాపూరి, కొల్హాపూరి జిల్లాలలో ఒక్కొ సీటుకు మార్క్సిస్టు పార్టీ పోటీ చేస్తుంది.

అమెరికా వ్యతిరేక ప్రదర్శన

పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, జనవరి 28

ఎన్నికల బెంగాలీ కమ్యూనిస్టు సమితి యిచ్చిన పిలుపు మేరకు ఈ రోజు రాష్ట్ర వ్యాపితంగా అమెరికా సామ్రాజ్యవాదాన్ని నిరసిస్తూ ప్రదర్శనలు జరిపారు.

కలకత్తాలోని ఎల్గిన్ స్క్వేర్ వద్దనున్న బ్యాంక్ ఆఫ్ అమెరికావద్ద యువ కమ్యూనిస్టులు ప్రదర్శన నిర్వహించారు.

ప్రదర్శకులు తమఆఫీసులోని ఫర్నిచరును ధ్వంసంచేశారని అబద్ధకి బ్యాంకు ప్రతినిధి ఆరోపించారు

అదే ప్రాంతంలోని మరో అమెరికా బ్యాంకువద్ద వారు ప్రదర్శన జరిపారు, ప్రదర్శకులు అక్కడ అమెరికా వ్యతిరేక నినాదాలిచ్చారు. ఎలాంటి సంఘటనలు జరగలేదు

అవడి ఘటనలపై విచారణకు డిమాండ్

మద్రాసు, జనవరి 28

అవడి హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీ సంఘటనలపై తక్షణమే న్యాయవిచారణ జరిపించాలని, అనందర్భంగా అరెస్టయిన కార్మికులను వెంటనే విడుదల చేయాలని తమిళనాడు ఎడిక్ కమ్యూనిస్టు కార్యవర్గం నేడిక్కడ డిమాండ్ చేసింది

అవడి ఫ్యాక్టరీ కార్మికులపై పోలీసులు జరిపిన లాఠీదాడిని వివరిస్తూ మద్రాసు పట్టణంలోనూ చుట్టు ప్రక్కల జనవరి 29 న సమ్మె జరుపు వలసిందిగా తమిళనాడు ఎడిక్ కమ్యూనిస్టు కార్యవర్గం నేడిక్కడ కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీలు కార్మికులను పిలుపిచ్చాయి.

బ్రిటన్, రొడీషియా ఒప్పందం చెలనేరదు

ఈ విషయాన్ని భద్రతాసంఘం ప్రకటించాలని ఆఫ్రికాదేశాల డిమాండ్

అడిస్ అబాబా, జనవరి 28

గత నవంబరులో జరిగిన బ్రిటన్-రొడీషియా ఒప్పందం చెల్లనేరదని ఇక్కడి సమావేశమయిన బ్రాన భద్రతా సంఘం ప్రకటించాలని ఆఫ్రికా దేశాలు నేడిక్కడ డిమాండ్ చేశాయి.

ప్రస్తుతం దక్షిణాఫ్రికా వలస పాలన క్రింద ఉన్న నైరుతి ఆఫ్రికా (నాంబియా) సర్వహక్కులకు ఒక కమిటి ఏర్పాటు చేయాలని భద్రతాసంఘానికి ముఖ్యంగా బదుగుదు శాశ్వత ప్రతినిధులకు ఆఫ్రికా సమైక్యతా సంస్థ అధ్యక్షుడు, మారిటానియా అధ్యక్షులు అయిన మౌల్ఢ్ దాదా విజ్ఞప్తి చేశారు,

ఆఫ్రికా ఖండంపై ప్రత్యేకంగా జరుగుతున్న భద్రతాసంఘ ప్రారంభసమావేశంలో ఆయన ప్రసంగించారు. ఆఫ్రికా సమస్యలపై జరుగుతున్న ఈ ప్రత్యేక సమావేశం ఫిబ్రవరి నాలవ తేదీవరకూ కొనసాగుతుంది

దౌత్యసంకార ప్రభుత్వంతో ఒప్పందం కాక, బ్రిటన్ ఆఫ్రికా నాయకులతో చర్చించి మెజారిటీ పాలన ఏర్పాటుకు కోరుతూలని దాదా అన్నారు.

ఆఫ్రికా ప్రజాస్వామికి తమ వలస దేశాలల్లో వున్న స్వయం నిర్ణయాధికారంపై దురాక్రమణలను దక్షిణాఫ్రికా, పోర్చుగీలు ఇంకా నిర్వహించే ఎత్తులో ఆ దేశాలను బహిష్కరించాలన్నారు.

ఆఫ్రికాలో తమ మాతృదేశాలలో శ్వేత జాతి మైనారిటీ పాలన నుండి విముక్తికై పోరాడుతున్న ప్రజాస్వేచ్ఛకు సాయం చేసేందుకు నిధులు వసూలు చేయాలని ప్రపంచ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు

ఇథియోపియా సామ్రాజ్య రాజలాంఛనాలలో భద్రతా సంఘ సమావేశం ప్రారంభమయింది, రెండు చిరుతపులులు రాచలాంఛన్న జూలికి పాలెస్ భద్రతా సంఘ అధ్యక్షులకు రాజు హెయిలిసెలాసీ స్వాగతం పలికారు.

దక్షిణాఫ్రికాలో పాలక శ్వేత మైనారిటీ వర్గాల దారుణదుర్మార్గాలవల్ల అక్కడి మెజారిటీ ఆఫ్రికన్లల్లో తీవ్ర ప్రతిఘటన వస్తున్న దన్నారు. ఆఫ్రికాలో వలసవాదం, దౌత్యసంకారాలకు వ్యతిరేకంగా మూసిన దర్వాజా తీసి కొనేందుకు భద్రతా సంఘానికి అవకాశం కలిగిందని సెలాసీ అన్నారు.

రక్తపాత విప్లవం తప్పదు

వాలిస్టర్, జనవరి 28

ప్రస్తుత రొడీషియా సమస్యలను రాజ్యాంగ పరంగా పరిష్కరించకపోతే "రక్తపాత విప్లవం అనివార్యం" అని ఏమెర్జీ కమిషన్‌ముందు ఒక ఆఫ్రికా నాయకుడు స్పష్టీకరించాడు

ఆఫ్రికన్ నేషనల్ కౌన్సిల్ అధ్యక్షులు బిషప్.ఎ.బెల్ ముకోరేవా, ఎరోక్ బదుగుదు సభ్యుల ప్రతినిధివర్గం ఏమెర్జీ కమిషన్ ముందు సాక్ష్యమిచ్చారు. బ్రిటన్-రొడీషియా ఒప్పందాన్ని వారు పూర్తిగా తిరస్కరించారు

"ఆఫ్రికన్లమైన మాపై ప్రస్తుత రీతిలో వున్న దబ్బం రుద్దినంతకాలమూ భద్రతకోసం రక్తపాత విప్లవం అనివార్యం, ప్రస్తుత దబ్బం రక్తపాత విప్లవానికి మొదలాంటిది. ప్రస్తుత వివాదాన్ని రాజ్యాంగ పరంగా పరిష్కరించకపోతే ప్రత్యామ్నాయం రక్తపాత విప్లవమే" అని ముకోరేవా హెచ్చరించారు

శ్రీమతి గాంధి సందేశం

అడిస్‌అబాబా, జనవరి 28

వలసవాదం, జాతి, వర్ణ వివక్ష మొదలైన దుష్ట శక్తులను విరోధించడమేగాక నాశనం చేయడానికి భద్రతా సంఘం తగిన చర్యలు తీసుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి భద్రతా సంఘ అధ్యక్షులకి పంపిన

ఆంధ్రప్రదేశ్ : అటవీశాఖ

అటవీ సంపద అమ్మకము

1972-73 వ సం॥ గిద్దలూరు హారెస్టు డివిజనులోని, గిద్దలూరు, గుండ్లకమ్మ, తురిమెళ్ళ, మార్కాపురం, గుండేవారిపల్లి గోంధిపాలెం రేంజిలలో గల టేకు, బ్యాంబూస్ వంటివి, తంగేడు, రేగు చెట్లు, వాడి కాయలు మొదలగాగల కూపులను 28-2-1972 వ తేదీన ఉదయం 11-00 గంటలకు, గిద్దలూరు డివిజనులోని హారెస్టు ఆఫీసు ఆవరణములో, గిద్దలూరు డివిజనరి హారెస్టు ఆఫీసువారిచేగాని వారి ప్రతినిధిచేగాని వేలము వేయబడునని, ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వేలము పూర్తి వివరములకు శ్రీ గిద్దలూరు డివిజనల్ హారెస్టు ఆఫీసరు గారిని స్వయముగా గాని, పోస్టుద్వారాగాని సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం॥ కె. లక్ష్మణసింగు
జిల్లా అటవీ శాఖాధికారి,
గిద్దలూరు

ఫిబ్రవరి 4 ఉదయం ఆటతో ప్రారంభం!
విజయవాడ - పూర్ణకాంత 70MM గుంటూరు - నాజ్ ఉప్పర రాజమండ్రి - వైజాగ్
హమ్ జో తుమ్ కర్ వో
నిర్మాత, దర్శకుడు శివకుమార్
కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
అశోక్‌కుమార్ భారతి వినోద్‌ఖన్నా హేమలత
ఆంధ్ర రాష్ట్ర పంపిణీదారులు నిర్మల్ ఫిలింస్ ఏజెన్సీ

పరస్పర గౌరవభావం పునాదిపై బంగ్లా సోవియట్ మైత్రి

మంత్రి తాజుద్దీన్

న్యూఢిల్లీ, జనవరి 28

బంగ్లాదేశ్ రక్షణ, పోవియట్ యూనియన్ నడ్య మైత్రి పరస్పర గౌరవభావం దృఢమైన పునాదిపైన నిలబడివుందని టూవిలేస్ వామిమోహమ్మద్ సమ్మిళ్రాత్రిఇచ్చిన ఇంటర్వ్యూలో బంగ్లాదేశ్ ఆర్థికమంత్రి తాజుద్దీన్ అహ్మద్ పునరుద్ఘాటించారు.

బంగ్లాదేశ్ అరిక ఎదానికి కట్టుబడి వుండాలని, శాంతియుత సహజీవనం పైన బంగ్లాదేశ్‌కు విశ్వాసం ఉందని తాజుద్దీన్ అన్నారు. అన్నిరకాల స్వైరిక పాటాలకూ అది వ్యతిరేకమని, ఏ వైపరీత్య కూటమిలోనూ చేరదాని కట్టుగిండపనే అయిన అన్నారు.

అంతర్జాతీయ, విదేశ విధానాలు రెండిటిలోను ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, పోషణం బంగ్లాదేశ్‌కు అవేశ మూ శాలని అహ్మద్ అన్నారు.

సోవియట్ సాయుధ్యానికి తాజుద్దీన్ తమ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

పోవియట్ సాయుధ్యంలో అధ్యక్షులు పొడ్గోర్నీ, ప్రధాని అలెక్సీ కొసిగిన్, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్‌ల పేర్లను అహ్మద్ ముఖ్యంగా పేర్కొన్నారు.

ముక్తి పోరాటంలో సోవియట్ సహాయాన్ని ఉటంకించుకూ ఆర్థిక రంగంలోను, తదితర రంగాలలో కూడా మున్ముందు సోవియట్ నుండి మరింత సహకారం లభ్యం కాగలదని తాజుద్దీన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఏడ్నూర్ కోట్ల బంగ్లాదేశ్ ప్రజాస్వామ్య న్యాయమైన కోరికను చైనా వ్యతిరేకించినందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.

దీర్ఘకాలిక పోరాట ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న చైనా, యూనిట్ ప్రపంచంలోని స్వేచ్ఛా ప్రియులైన ప్రజల ఆగ్రహానికి గురికావలసివస్తున్న ప్రజల విలపిస్తున్న చైనా, వియత్నాంల్లో ప్రభుత్వాన్ని బలపరచాలనే నిర్ణయం తీసుకొని ఉండకూడదని అన్నారు అన్నారు.

ఏమైనా చైనా తన విధానాన్ని మార్చుకొని, హేతుబద్ధంగా యోచించి వాస్తవాన్ని అంగీకరిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్త పరిచారు తాజుద్దీన్.

అంతర్ కళాశాల క్రీడా పోటీల వివరాలు

ఏలూరులో

విజయవాడ, జనవరి 28

ఏలూరు సి. ఆర్. ఆర్. కళాశాలలో జరుగుతున్న అంతర్ కళాశాల సి జోన్ క్రీడా పోటీల వివరాలు యీ క్రింది విధంగా వున్నాయి

షటిల్ బాడ్మింటన్ ఫైనల్స్‌లో మచిలీపట్నం నోబెల్ కాలేజిపై విజయవాడ సి. వి. ఆర్. కాలేజీ విజయాన్ని సాధించింది

టెబుల్ టెన్నిస్ ఫైనల్స్‌లో విజయవాడ యస్. ఆర్. ఆర్. కాలేజి లయోలా కాలేజిని ఓడించింది

బాడ్మింటన్ ఫైనల్స్‌లో ఏలూరు సి. ఆర్. ఆర్. కాలేజి గుడివాడ ఎ. యన్. ఆర్. కాలేజిపై గెలుపొందింది.

కబడ్డీ ఫైనల్స్‌లో ఏలూరు సి. ఆర్. ఆర్. కాలేజి. నూజివీడు డి. ఎ. ఆర్. కాలేజిని ఓడించింది

తెనాలి ఆర్. టి. సి. జట్టు విజయం

రాష్ట్ర చెదురుగు ఛాంపియన్‌గా

తెనాలి, జనవరి 28

రాష్ట్ర చెదురుగు పోర్నమెంట్సులో తెనాలి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ క్లబ్ విజయాన్ని నాధించి సురేష్ ట్రోఫీ కైవసం చేసింది.

ఎలిమినేటర్ మ్యాచులో 11-8 పాయింట్లతో ఓడించి సదే పాయింట్లు పొందింది.

బంగ్లా అధ్యక్షుని సతీమణి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జనవరి 28

బంగ్లాదేశ్ అధ్యక్షులు అబూ సయ్యీద్ చౌదరి సతీమణి శ్రీమతి చౌధరి ఇండిపెండెంట్ ఎయిర్ ఇండియా విమానంలో నేటిమధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.

మెతోపాటు చిన్నకుమార్తె షరీన్ కూడా ఉన్నది

ఆమె బంగ్లాదేశ్ కు వెళుతూ మార్గ మధ్యలో ఇక్కడ ఆగారు. బంగ్లాదేశ్ విముక్తి అయిన తరువాత భారత్‌కు రావడం ఇదే మొదటిసారి,

గత సంవత్సరం నవంబరు నెల నుండి ఆమె ఇంగ్లాండులోనే ఉన్నారు.

ఆమెకు విమానాశ్రయంలో రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి ప్రతినిధి స్వాగతమిచ్చారు. యీ సాయంకాలం ఆమె రాకాను బయలు దేరుతారు.

బంగ్లా గుర్తింపుకై పశ్చిమ పాకిస్తాన్ వ్యాపారుల వత్తిడి

న్యూఢిల్లీ, జనవరి 28

నాయకులనంతా త్వరగా బంగ్లాదేశ్‌ను గుర్తించాలనే ఆతృతలో ఎన్నిసు పాకిస్తాన్‌లోని వ్యాపార వేత్తలు, బ్యాంకర్లు, యితర వాణిజ్య వేత్తలు ఉన్నారని డైలీ టెలిగ్రాఫ్ విలేకరి తెలుపుతున్నారు.

చైనాలో వ్యాపార జరిపే పాక్ అధ్యక్షులు భుట్టో స్వదేశం వచ్చినతరువాత ఏదో రకమైన సంబంధాలను బంగ్లాదేశ్‌తో ఏర్పాటు చేయవలసిందిగా భుట్టోకు వత్తిడి వారన్నునని ఈ విలేకరి క్లారేహోలింగ్‌వర్త్ పేర్కొన్నారు.

ఈ వత్తిడి వ్యాపారవర్గాలనుండే కాక సాయుధ దళాలు, సివిల్ సర్వీసులనుండి కూడా వస్తుందని విలేకరి పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌తోపోస్టు లేక టెలిగ్రాఫ్ సంబంధాలను పునరుద్ధరించాలని ఎన్నికపాకిస్తాన్ లోని మెకారిటీ వాణ్యో వేత్తలు కోరుతున్నారు ఎందుకంటే బంగ్లాదేశ్‌లోవున్న తమ ద్రావిడ సిన్నంధి గత ఎమైందో తెలుసుకునేందుకు టెలిగ్రాఫ్ సంబంధాలను ఏర్పాటు చేయాలంటున్నారు

భుట్టో రాజకీయ ఇబ్బందులు

ప్రజాస్వామ్యాన్ని పాక్షికంగానే పునరుద్ధరిస్తానని భుట్టో ప్రకటించడంవల్ల పాకిస్తాన్‌లో ప్రత్యేకంగా బెలూచిస్తాన్ వాయవ్య సరిహద్దు రాష్ట్రాలలో తీవ్రమైన అసంతృప్తి రగిలిస్తుంది.

దీనివల్ల అధ్యక్షులు భుట్టో తీవ్రమైన రాజకీయ ఇబ్బందులను ఎదుర్కొనవలసి వుంటుందని కరాచీనుండి లండన్ డైలీ విలేకరి డెవిడ్‌హోల్‌సగో తెల్పారు.

బెలూచిస్తాన్‌ను చెందిన ప్రాంతీయ అసెంబ్లీ సభ్యుడు, గిరిజన నాయకుడు సర్దారి అతేలామంగల్ యిటీవల ఒక ప్రకటనచేస్తూ భుట్టో ఉద్దేశాలపట్ల తమకు విశ్వాసం లేదన్నారు, భుట్టో నుండి అటువంటి ప్రకటన వ్యతిరేక ప్రకటన వెలువడుతుందని తాను ఆశించలేదని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నెషనల్ అవామీపార్టీ ప్రధాన కార్యదర్శి మహ్మదుర్‌హక్ ఉస్మానీ మొదలే పైవిధ కాసనాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

ఛటరీకి న్యాయమూర్తుల జోహారు

న్యూఢిల్లీ, జనవరి 28

ఇటీవలమృతిచెందిన సుప్రీం కోర్టు న్యాయమూర్తి వేదియన్, సి. ఛటర్జీకి ప్రముఖ న్యాయమూర్తులు న్యాయవాదులు నేడిక్కడి తమ

చక్కెర ధర: మిల్లుల అసోసియేషన్ అధ్యక్షుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 28

చెరకు ధర, భవిష్యత్‌లో అనుసరించనున్న కంట్రోలు ఎత్తివేతకు సంబంధించి ప్రభుత్వం దీర్ఘకాలిక విధానాన్ని ప్రకటించాలని దక్షిణ భారత చక్కెర మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సి. మారుతిసేఠ్ నేడు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడి పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ చెరకు కనీసధర, చెరకు దిగుబడి కనుగుణంగా వుండాలన్నారు

దేశంలో 1971-72లో చక్కెర ఉత్పత్తి 20 శాతం పడిపోయిందని, అందుకే దక్షిణ భారతదేశంలో చక్కెర ఉత్పత్తి లగ్న లేదన్నారు.

జనసంఘ్ ఎన్నికల ప్రణాళిక

బోపాల్, జనవరి 28

జనసంఘ్ ఎన్నికల ప్రణాళికను పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ మహావీర నేడిక్కడ విడుదల చేశారు.

పాలకు అధికంగా ఉత్పత్తి చేసేందుకు అవుడు, దున్నేవారికి భూములు యిస్తామని జనసంఘ్ వాగ్దానం చేసింది.

అమ్మకంమన్నురద్దుచేసి ఎక్సైజ్ డ్యూటీని దాని స్థానే ప్రవేశపెట్టాలనుకు పేర్కొన్నది.

భారత్, మారిషస్ వైమానిక ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 28

భారత్, మారిషస్‌ల మధ్య నేడొక వైమానిక సర్వీసుల ఒప్పందం జరిగింది.

మారిషస్ ప్రధాని రామ్‌గులాం, కేంద్ర టూరిజం పౌర విమానయాన మంత్రి శ్రీ కరణ్‌సింగ్‌లు ఒప్పందంపై సంతకాలు చేశారు

మారిషస్ విమానాలు బొంబాయికి, భారత్ విమానాలు మారిషస్‌కూ ఇతర ప్రాంతాలకూ వెళ్ళేందుకు ఈ ఒప్పందం అవకాశం కల్పిస్తుంది.

జోహారు అర్పించారు

సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు నేడు సుప్రీంకోర్టు ఆవరణలో సమావేశమై ఛటర్జీకి నివాళి అర్పించారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ యస్. యమ్. సీకి, సొలిసిటర్ జనరల్ శ్రీ జగదీష్ స్వరూప్‌తోపాటు పెక్కుమంది యీ సమావేశానికి హాజరయారు.

అవమానాలకు గురైన యువతులకు ఢాకాలో ఆస్పత్రి

ఢాకా, జనవరి 28

కలకత్తాలో అల్లు ఎడ్డవారికి మరణావస్థలో వున్నవారికి సాయం చేసే మదర్ థెరిసా ఇప్పుడు బంగ్లా సరిహద్దువాటి ఎల్లలు, పాకిస్తాన్ సైనికులు చెరిపేసిందువల్ల గర్భవతులైన యువతులకు ఒక ఆస్పత్రి ఏర్పాటు చేసేందుకు అమె వెళ్ళారు.

ఇలా చెరపబడి, విడ్డర్ని కనడానికి సిద్ధంగా ఉన్న యువతుల సంఖ్య ఒక్క ఢాకాలోనే నాలుగు వేల వరకూ ఉంటుందని థెరిసా చెప్పారు.

డిసెంబరు 16 లొంగుదాటు తర్వాత దాదాపుంది అత్యాచార, చేయబడ్డారు. అనేక మందిని పాక్ సైనికులు హత్య చేశారు అని, అక్కడి వారు తనకు చెప్పారని థెరిసా తెలిపారు. పాకిస్తాన్‌లోని మా సంస్థలోనికి 200 మందిని చేర్చుకోగలం. కాని ఇప్పటికి దాదాపు అక్కువ మంది వచ్చారు అని చెప్పారు.

ఆ యువతులు లోకంగా, సామాజికంగా, మానసికంగా, సరకానికి గురి అయ్యారు. వారు గతాన్ని మరచిపోయి వీరంగా ప్రగతి పథమునాగాలుచూపాలి అన్నారు.

అల్బేనియాకు చెందిన ఈ 61 సంవత్సరాల రోమన్ కాథలిక్‌కు చెందిన మదర్ 24 సంవత్సరాల క్రితంకలకత్తాలో సన్యాసినుల కేంద్రం తెరచారు.

ఇద్దరు సిండికేట్ శాసనసభ్యులు కాంగ్రెసులో చేరిక

లక్నో, జనవరి 28

ఉత్తరప్రదేశ్‌లో సిండికేట్ శాసనసభ్యులు శ్రీ కృష్ణానందరాయ్, శ్రీ శాంతి ప్రసన్న శిర్మలను రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీలోనికి ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ నేడు చేర్చుకున్నారు.

సిండికేట్ శాసనసభా పార్టీ ఉపనాయకుడైన శ్రీ రాయ్ శ్రీ శాంతిప్రసన్నశర్మలు ఈ నెలలోని సిండికేట్‌తో సంబంధాలు తెంచుకొని ఇండిపెండెంటులుగా కొనసాగుతున్నారు.

వీరిద్దరూ కాంగ్రెస్‌లో చేరడానికి యు.పి.సి.సి అధ్యక్షులు శ్రీమతి రాజేంద్ర కుమారి బాజ్‌పాయ్ అంగీకరించారని కాంగ్రెసు శాసనసభ పార్టీ ప్రధాన కార్యదర్శి చెప్పారు.

నన్నాళులకు అమృతభాండం!
దుష్టులకు అగ్నిగుండం!
తిప్పరక్షణ, దుష్టశిక్షణ తన ధ్యేయంగా, పటువరోపలపెట్ట అధ్యాయాన్ని సృష్టించు మన్న నాయకుడు.
రచయిత్త పాస్
పుట్టాలపట్
మేనగాడు నేనాడు
జాగ్రత్త
ఉపనిషత్
బిత్రం ఫైనరోపే జనులంతా కలిసి కుటుంబంగా
NAVRANG

30 రోజు
సత్యచిత్ర సమర్పణలో
ప్రేమనగర్
ఆత్మీయ కలర్
దర్శకత్వం: వి.ఎస్.ప్రకాశ్‌రావు
నిర్మాత: వి.రామానాయుడు

30 రోజు
సత్యచిత్ర సమర్పణలో
తాసిల్దారుగారి అమ్మాయి
స్క్రీన్‌ప్లే - దర్శకత్వం
కె.ఎస్.ప్రకాశరావు
నిర్మాతలు
సత్యనారాయణ
సూర్యనారాయణ
లక్ష్మీ పిలింస్ రిలీజ్
LAKSHMI

రౌడీలకు, మోసగాళ్లకు సవాల్!!
శరవేగంతో వస్తోంది!
కె.యస్.ఆర్.పిక్చర్స్
నిర్మాత, దర్శకుడు: కె.యస్.రెడ్డి
కామెడీ: దేవరాజ్
సంగీతం: సత్యం
ఆంధ్రం: త్రిలక్ష్మీనారాయణ రిలీజ్
పి.డబ్ల్యు. శ్రీవెంకటరమణతో పిక్చర్స్-తిరుపతి
నైజాం: శ్రీపద్మా పిక్చర్స్
ఫైనర్: సుధాచిత్ర
VIJAYA



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ - టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ - వేములపల్లి శ్రీకృష్ణ ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4. R. No. 1138/57